మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, కమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి / చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ / సంపుటి : 5 సంచిక : 112/ శనివారం 11 నవంబర్ 2023 / పేజీలు : 4 / వెల రూ.5/-

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడిటేషన్ కలిగివున్న)
తెలుగు దినపత్రికకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని
అన్ని జిల్లాలకు ఇన్-చార్జులు
నియోజకవర్గ, మండలాలకు
విలేకరులు కావలెను.

మరిన్ని వివరాలకు సంప్రదించండి..
సెల్ : 91548 42842

# ధూమ్ ధాంగా భీమ్ భరత్ నామినేషన్

- జన సంద్రమైన చేవెళ్ల
- వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ గెలుపు లాంఛనమే అంటున్న క్యాడర్








చేవెళ్ల నవంబర్ 11 మరోఉదయం : ప్రజలకు సేవ చెందుకు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్య కర్తల్లో నూతనోత్సాహం కనిపించింది. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండి పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేశానన్నారు. ఇంద్రారెడ్డి కోరుకున్న తెలంగాణ రాలేదు, పోరాడి సాధించుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబ పాలయింది, చేవెళ్ల ప్రజలు నన్ను ఒక్కసారి ఆశీర్వదించి కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. చేవెళ్ల గడ్డను కమ్మేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఎన్నికల నామినేషన్ చివరి తేదీ కావడంతో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పామిన భీమ్ భరత్ నామినేషన్ వేశారు ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఎక్కడ చూసినా జై కాంగ్రెస్ నినాదాలతో చేవెళ్ల గడ్డ అంతా ఓరెత్తింది, కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ కార్యకర్తలు వేసిన కేకలు విజిల్లు చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ జెండాను చేవెళ్ల గడ్డపై రెపరెపలాడిస్తామని హెూరెత్తి చెప్పిన కాంగ్రెస్ శ్రేణులు, వచ్చినటువంటి అశేష జనసంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులను. కార్యకర్తలను ఉద్దేశించి పామిన భీమ భరత్ మాట్లాడుతుండగా కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ భీమ్ భరత్ అన్న జిందాబాద్ అంటూ నినాదాలతో ఊరెత్తింది, ఈ సందర్భంగా పామిడి భీమ్ భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు . నన్ను ఆశీర్వదించడానికి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేశారు, ఎన్నికల గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని తిరిగి మల్ల ఎలక్షన్లు రాగానే ఏ ముఖం పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి వస్తున్నారని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ పాలయిందని చేవెళ్ల గడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కాల యాదయ్య అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి చేవెళ్ల గడ్డను ఆయన కుటుంబానికి అంకితం చేసుకున్నాడని ఆయన ఇంట్లోనే నాలుగు పదవులు తీసుకున్నాడని దళితులకు రావలసినటువంటి జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు ఆయన కుటుంబానికి పంచిపెట్టాడని అంబేద్కర్ కోరుకున్నటువంటి రాజకీయ ఫలాలు కాలయాధాయ కుటుంబానికి పరిగతమయ్యాయని ఆయన అన్నారు. చేవెళ్ల గడ్డ నుంచి స్వర్గీయులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకొని పోరాటం చేశాడని ఇంద్రా రెడ్డి గారు కోరుకున్నటువంటి తెలంగాణ రాలేదని తెలంగాణ వస్తే సమ సమాజం నిర్మాణం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆనాడు ఇంద్రారెడ్డి గారు పోరాటం చేశారని ఆ తెలంగాణ మనకు రాలేదని అన్నారు చేవెళ్ల ప్రజలు ఆలోచించాలని చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేవు నిరుద్యోగం తెలంగాణలో విలయతాండం మాడుతుందని. ఉన్నట్టువంటి ప్రభుత్వ ఉద్యోగస్తులకు. మొదటి తారీకు జీతాలు రావట్లేదని. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలను అంగట్లో సరుకుల అమ్మినట్టు వేలం వేసి కేసీఆర్ కుటుంబం అమ్ముకున్నట్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడాలని వారి స్వలాభన కొరకు ఉద్యోగాలు నమ్ముకుంటే వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండి పేదల పక్షాన పోరాడిన నేను ఎంతోమంది పేద ప్రజల కోసం సమ సమాజా నిర్మాణం కోసం పోరాటం చేసిన వాడిగా మీ బిడ్డగా చేవెళ్ల గడ్డకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరు మీ బిడ్డగా మీ సేవలో బిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 6 గ్యారంటీల పథకాలతో ప్రజలకు ఉత్తమమైనటువంటి పేదలకు సేవలు అందిస్తామని ఆయన అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సంగతులను గుర్తు చేశారు నాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఇప్పుడు ఎన్నికల అఫిడవిట్లో పొందపరచినటువంటి ఆరు గారంటీల పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా కరెంటును. రైతు బీమా 15 వేల రూపాయలు, కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఏడాది చొప్పున, 10 లక్షల రూపాయల రైతు బీమా, ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే, నిరుద్యోగులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఐదు లక్షల రూపాయలు కార్డును. ఇంకా ఎన్నో ఉద్యోగాల కల్పన నిరుద్యోగులకు లక్షల లో ఉద్యోగాల కల్పన ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇస్తుందని గెలిచిన వెంటనే ఈ హామీలను అమలు చేస్తుందని అన్నారు చేవెళ్ల ప్రజలు ఒకసారి ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు షాబాద్ దర్శన్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఏడో తేదీనుంచి అక్కడే పడుకుంటా



హైదరాబాద్ నవంబర్ 11, మరోఉదయం : గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకపోతే బ్లేడ్ తో గొంతు కోసుకుంటానంటూ ప్రగల్భాలు పలికి, చివరకు పిల్లిమొగ్గలేసిన సినీ నిర్మాత, కమెడియన్ బండ్ల గణేష్.. తాజా ఎన్నికలకు సంబంధించి కూడా అలాంటి పంచ్ డైలాగ్ ఒకటి వదిలారు. "ఏడో తేదీనుంచి అక్కడే పడుకుంటా.." అనే డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇంతకీ బండ్ల గణేష్ ఎక్కడ పడుకుంటానన్నారు..? ఆ మాట ఆయన ఎందుకు అనాల్సి వచ్చింది. సరిగ్గా గత అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడి చేసిన బండ్ల గణేష్, మళ్లీ ఇప్పుడు పొలిటికల్ స్క్రీన్ పైకి వచ్చారు. ముందు సోషల్ మీడియాలో స్టేట్ మెంట్లు ఇవ్వడం మొదలు పెట్టారు, తర్వాత కాంగ్రెస్ కి బహిరంగంగా మద్దతు తెలిపారు, నేరుగా మీడియా ముందుకొచ్చారు, గాంధీ భవన్ కి వచ్చి హడావిడి చేస్తున్నారు. ఇటీవల ఆయన గాంధీ భవన్ కి వచ్చిన సందర్భంలో ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఓ టీవీ ఛానెల్ కి ఇంటర్వ్యూ ఇస్తున్న సందర్భంలో "ఏడో తేదీనుంచి అక్కడే పడుకుంటా.." అనే డైలాగ్ కొట్టారు బండ్ల గణేష్. డిసెంబర్ 9వ తేదీన రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి మీరు కూడా ఎల్బీ స్టేడియం వస్తారా? అని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా బండ్ల బదులిచ్చారు. 'నేను 7వ తేదీ నుంచి అక్కడే పడుకుంటా.

## ఆఖరి నిమిషంలో మారిన కాంగ్రెస్ అభ్యర్థి వీరే.. ఎందుకంటే?



హైదరాబాద్ నవంబర్ 11, మరోఉదయం : మిగిలిన రాజకీయ పార్టీల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక మాట తరచూ రాజకీయ వర్గాల్లో వినిపిస్తూ ఉంటుంది. అభ్యర్థి పేరు ప్రకటించిన తర్వాత కూడా అభ్యర్థులు మార్చే సంప్రదాయం కాంగ్రెస్ లో ఉంటుందని.. ఏమైనా జరగొచ్చని.. బీఫారం చేతికి వచ్చి.. దాన్ని దాఖలు చేసే వరకు ఏమైనా జరగొచ్చన్న మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. అందుకు తగ్గట్లే తాజాగా తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అలాంటి పరిస్థితే నెలకొంది. ఇప్పటికే అభ్యర్థుల్ని ప్రకటించిన కొన్ని స్థానాలకు ఆఖరి నిమిషంలో పేర్లు మారుస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. గురువారం పొద్దుపోయిన తర్వాత చివరి జాబితా విడుదలైంది. నామినేషన్ల దాఖలకు ఈ రోజే (శుక్రవారం) ఆఖరు. ఇలాంటి వేళలో ఇప్పటికే అభ్యర్థుల్ని ప్రకటించిన వారితో పాటు.. ఇప్పటివరకు అభ్యర్థుల ప్రకటన చేయని మూడు నియోజకవర్గాలకు అభ్యర్థుల్ని ప్రకటిస్తూ మీడియాకు ప్రకటనను విడుదల చేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. గురువారం రాత్రి విడుదలైన జాబితా ఐదుగురు పేర్లతో ఉంది. సూర్యాపేట.. తుంగతుర్తి.. చార్మినార్.. మిర్యాలగూడకు తాజాగా అభ్యర్థుల్ని ప్రకటించగా.. ఇప్పటికే పటాన్ చెర్వులో ప్రకటించిన నీలం మధుకు బదులుగా కాటా శ్రీనివాస్ గౌడ్ ను అభ్యర్థిగా ఎంపిక చేస్తూ.. ఫైనల్ జాబితాను విడుదల చేశారు. చివరి జాబితాలో సీనియర్ల ఒత్తిడికి కాంగ్రెస్ అధినాయకత్వం లొంగినట్లుగా చెబుతున్నారు. నల్గొండ ఎంపీ ఉత్తమ్ దన్నుతోనే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి టికెట్ దక్కించుకున్నట్లుగా చెబుతున్నారు. ఇక.. పటాన్ చెర్వులో అభ్యర్థిని మార్చటం వెనుక మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ముద్ర ఉన్నట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇప్పటికే ప్రకటించిన నీలం మధు ముదిరాజ్ కు బదులుగా కాటా శ్రీనివాస్ గౌడ్ కు టికెట్ ను డిసైడ్ చేశారు. చార్మినార్ స్థానం మీద చివరి వరకు సాగిన ఉత్కంట తీరిపోయింది. మజ్లిస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ను బరిలోకి దించేందుకు కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. ఒకవేళ ముంతాజ్ పోటీకి నో చెబితే.. మాజీ ఎమ్మెల్యే ఇబ్రహీం మస్కతీ కుమారుడు అలీ మస్కతీకి చార్మినార్ టికెట్ కేటాయించాలని భావించారు. చివర్లో తాము పోటీకి సిద్ధంగా లేమని తేల్చటంతో పీసీసీ సభ్యుడు కమ్ న్యాయవాది అయిన మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్ కు టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా చివరి క్షణం వరకు ఊరించి జాబితాను విడుదల చేయటం కాంగ్రెస్ కే చెల్లిందని చెప్పాలి.

## కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, డీకే అరుణ.. సేఫ్ గేమ్ ఆడుతున్నారా?

హైదరాబాద్ నవంబర్ 11, మరోఉదయం : రాష్ట్రంలో ఉన్న బీజేపీ అగ్రనాయకులంతా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలి.. ఇదీ ఆ పార్టీ కేంద్ర నాయకత్వం ఆదేశం. ఆ ఆదేశాలకు తగ్గట్లే ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపురావు అసెంబ్లీ బరిలోకి దిగారు. కానీ, ఇంకో ఎంపీ, కేంద్ర మంత్రి కూడా అయిన కిషన్ రెడ్డి ఎందుకు శాసనసభకు పోటీ చేయట్లేదు..? ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ మాటేంటి..? గద్వాల జేజమ్మ, సీనియర్ నేత డీకే అరుణ ఎందుకు పోటీకి దూరంగా ఉన్నారు..? బీజేపీ గత రెండేళ్లుగా చూపించిన బలం అంతా బలం కాదని వాపు అని తేలిపోయింది. దూకుడుగా వెళుతున్న బండి సంజయ్‌ని అకస్మాత్తుగా అధ్యక్ష పదవి నుంచి దింపేయడం, అసెంబ్లీ టికెట్ల వ్యవహారంలో నాన్చుడు ధోరణి.. ఇవన్నీ బీజేపీకి ఇక్కడ సీన్ లేదని ఆ పార్టీయే ఒప్పుకున్నట్లు చేశాయి. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ బరిలోకి దిగి పరాభవం పొలవడం కంటే ఇప్పటికి ఊరుకుని, లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగూ టికెట్లు ఇస్తారు కాబట్టి పోటీచేయొచ్చనేది కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, అరుణ తదితరుల వ్యూహం. లోక్‌సభకి అయితే దేశవ్యాప్తంగా బీజేపీకి ఉండే ఊపు వేరు. దానికి తోడు ఎన్డీయే మిత్రపక్షాల సపోర్ట్ ఉంటుంది. కాస్త అదృష్టం తోడైతే ఎంపీగా గెలవచ్చు. ఇంకా సుడి బాగుంటే కేంద్ర మంత్రి కావచ్చని వాళ్ల లెక్క అంటున్నారు. గత ఎన్నికల ఫలితాలను చూసి.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కిషన్‌రెడ్డి అంబర్‌పేటలో ఓడిపోయారు. బండి సంజయ్ కరీంనగర్‌లో 14 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. కానీ ఆర్నెల్లు తిరక్కముందే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి కిషన్‌రెడ్డి 60 వేల ఓట్ల తేడాతో సికింద్రాబాద్ ఎంపీగా గెలిచారు. తర్వాత కేంద్ర మంత్రి పదవీ వరించింది.



# చట్టం ముందు అందరూ సమానమే

అరసవల్లి నవంబర్ 11, మరోఉదయం : చ ట్టం ముందు పౌరు లందరూ సమాన మేనని, పేదరికంతో న్యాయ సహాయం పొందలేని వారు న్యాయసేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జేవీ మౌలానా పిలుపు ని చ్చారు. జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా న్యాయసేవాసదన్‌లో నిర్వహించిన లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది అంకిత భావంతో పనిచేయడం మిగిలిన వారికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ శాశ్వత చైర్మన్ సువర్ణరాజు, జిల్లా అదనపు న్యాయాధికారులు శ్రీదేవి, భాస్కరరావు, మహేంద్ర, ఫణికుమార్, ఆడిషనల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి అనూరాధ, న్యాయాధికారి శ్రీవిద్య, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, బార్ కౌన్సిల్ సభ్యుడు గేదెల వాసుదేవరావు, డీఆర్వో ఎం.గణపతి రావు, ఏఎస్పీ తిప్పేస్వామి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మెట్ట మల్లేశ్వరరావు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనఈపీతో భవిష్యత్తులో పెను ప్రమాదం




అనంతపురం నవంబర్ 11, మరోఉదయం : సంస్కరణల పేరిట కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన ఎనఈపీ-2020.. భవిష్యత్తులో విద్యారంగానికి పెను ప్రమాదంగా మారనుందని పలువురు విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని వాపోయారు. కేఎస్ఎన మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన కమిటీ (ఏఐఎస్ఈసీ) రాష్ట్ర ద్వితీయ మహాసభలను ఘనంగా నిర్వహించారు. 'ఎనఈపీ-2020 - ఉన్నత విద్యా వ్యవస్థలో సంస్కరణలు' అనే అంశంపై ఇందులో చర్చించారు. ఏఐఎస్ఈసీ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కరుణానంద్, పాఠ్యపుస్తకాల రచయిత వెంకటరమణ, రిటైర్డ్ డిగ్రీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అతిథులుగా హాజరయ్యారు. ఎనఈపీను విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు వ్యతిరేకిస్తున్నా.. బీజేపీ లెక్కచేయలేదని మండిపడ్డారు. అనంతరం 40 మంది సభ్యులతో ఏఐఎస్ఈసీ రాష్ట్ర కమిటీని ఎంపికచేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా సుబ్రమణ్యం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరాజులు, రాజశేఖర్, సుబ్రమణ్యం, మల్లిక్ దత, వెంకటరమణ పాల్గొన్నారు.

## జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి




అనంతపురం నవంబర్ 11, మరోఉదయం : జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు మండలంలోని కందుకూరు సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. రైతులు పంట నష్టపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడంతో తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఎకరాకు రూ.50వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, రైతు రుణాలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్లప్ప, నాగరాజు, రవీంద్ర, శ్రీరాములు, పుల్లారెడ్డి, రామాంజినేయులు, నగేష్, పోలన్న, బ్రహ్మయ్య, మధు, వంశీ, ఉమామహేష్ పాల్గొన్నారు. జిల్లాలో వెంటనే ప్రభుత్వం కరువు సహా యక చర్యలు చేపట్టాలని మండల పరిధిలోని గోవిందంపల్లి గ్రామ సచివాలయం వద్ద సీపీఐ నేతలు ధర్నా చేపట్టారు. సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఇందులో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి మద్రిస్వామి, నేతలు రాము, తిరుపతయ్య, శ్రీనివాసులు, ఆనంద్, నాగేంద్ర పాల్గొన్నారు.

## రైతు రుణాలు మాఫీ చేయాలి



అనంతపురం నవంబర్ 11, మరోఉదయం : ల్లాలో పంట పెట్టుబడుల కోసం రైతులు చేసిన అప్పులను కరువు సహాయక చర్యల కింద మాఫీ చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో డీఆర్ఓ గాయత్రిదేవికి వినతిపత్రం అందజేసిన ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ యేడాది ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వర్షాలు రాకపోవడంతో పంటలను రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. రబీలో వేయాల్సిన పంటల అదును కూడా దాటిపోయిందన్నారు. హెచఎల్‌సీ, హంద్రీనీవా కాలువల కింద వేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో కాలువలకు నీటి పారుదలను అధికారులు నిలిపివేస్తున్నారన్నారు. పంటలు పూర్తయేవరకు నీరు ఇవ్వాలని రైతులు వేడుకొంటున్నా పట్టించుకునేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. అక్టోబరు 31న హడావుడిగా కరువు మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే సహాయ చర్యలు మాత్రం చేపట్టలేదని అన్నారు. వేరుశనగ, కంది తదితర పంటలకు ఎకరానికి రూ.50వేలు, మెరప పంటకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారమివ్వాలని, ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పనిదినాలు కల్పిస్తూ రోజుకు రూ.600 చొప్పు కూలీ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, పోతులయ్య, రాముడు, ఆంజనేయులు, సుంకన్న పాల్గొన్నారు.

## బాణసంచా కొనాలంటే చుక్కలు

నరసాపురం, నవంబర్ 11, మరోఉదయం : టపాసుల ధరలు పేలిపోతున్నాయి. గతేడాదితో పొలిస్తే అన్ని ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. ఏది కొందామన్న రూ.100పైనే ఉంది. రూ.1000 తీసుకెళ్లితే చిన్న క్యారీ బ్యాగ్ కూడా నిండడం లేదు. దుకాణాలకు వెళ్లితే ధరలు చూసి చెమటలు పడుతున్నాయి. అగ్గిపెట్టె నుంచి థౌజండ్ వాలా వరకు అన్ని ధరలు పేలుతున్నాయి. ల్యాబర్, ట్రాన్స్‌పోర్టు, పన్నులు, దుకాణ అద్దెలు, కెమికల్స్ ధరల పెరుగుదల టపాసులపై పడిందని, అందుకే ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్పుతున్నారు. అయితే ప్రస్తుతం లెసెన్స్ దుకాణాల్లోనే విక్రయాలు సాగుతున్నాయి. ఇంకా తాత్కాలిక లెసెన్స్‌తో గ్రామాలు, పట్టణాల్లో అమ్మే దుకాణాలు పెట్టలేదు. ఈ వ్యాపారులంతా హెూల్‌సేల్ దుకాణదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతుంటారు. ఈ కారణంగా ఇక్కడ ధరలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. ప్రస్తుతం హెూల్ సేల్ వ్యాపారుల వద్దే ధరలు పేలుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చాగలమా ?అన్న సందేహంలో పడ్డారు. జిల్లాలో దీపావళి పండుగ చాలా ఘనంగా జరుపుకుంటారు. ప్రతి ఇంట్లో ఏదో బాణసంచా మోత వినిపిస్తుంది. డబ్బులు లేకపోయినా అప్పు చేసి పండుగ జరుపుకుంటారు. ఈ కారణంగా వ్యాపారం ప్రతి ఏటా కోట్లలో జరుగుతుంది. జిల్లాలో లైసెన్స్ దుకాణాలు అత్యధికంగా భీమవరం, పాలకొల్లు, తాడేపల్లి గూడెం, తణుకు, దువ్వ నరసాపురం ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవి కాకుండా పండుగ మూడు రోజులు తాత్కాలిక లైసెన్స్ పొంది ఏర్పాటు చేసే సంఖ్య కూడా ఎక్కువుగా ఉంటుంది. ఈ కారణంగా వ్యాపారం కూడా పెద్ద మొత్తంలో జరుగుతుంది. కొవిడ్ కారణంగా రెండేళ్ల జిల్లాలో దీపావళి పండుగ పెద్దగా జరగలేదు. గతేడాది దుకాణాల్లో సరుకు లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈసారి కూడా డిమాండ్ ఇదే విధంగా ఉంటుందని భావించి వ్యాపారులు పెద్ద ఎత్తున స్టాక్ పెట్టారు. వాతావరణం కూడా అనుకూలంగా ఉండటంతో మూడు రోజుల నుంచి జోరుగానే వ్యాపారం సాగుతుంది. దీపావళిలో ఎక్కువుగా పిల్లలు ఇష్టపడి కాల్చే కాకరపువ్వొత్తులు సాదా బాక్స్



ధర మంచి కంపెనీ అయితే రూ.90 నుంచి రూ.110 ఉంది. గత ఏడాది రూ.60 నుంచి 70 ఉండేది. చిచ్చుబుడ్డులు చిన్నవి పది ఉండే చిన్న బాక్స్ రూ.60 నుంచి 80 ఉంది. గతేడాది రూ.40 నుంచి 60 మధ్య ఉండేది. అదే పెద్దవి అయితే మంచి కంపెనీ రూ.300 వరకు పలుకుతుంది. తాళ్లు చిన్న పెట్టె రూ.40, పెద్దవి రూ.80, సీమటపాసులు చిన్నది బాక్స్ రూ.50 పలుకుతోంది. భూ చక్రాలు గతేడాది రూ.70 నుంచి రూ.80 ఉండేది. ఇప్పుడు రూ.100 నుంచి రూ.120 దాకా ఉంది. 5000 వాలా బాంబు దండ గతంలో రూ.1200 నుంచి రూ.1300 ఉండేది. ఇప్పుడది రూ.1500 నుంచి రూ 1800 పలుకుతోంది. 1000 వాలా మంచి రకం గతంలో రూ.2 వేలు ఉండేది. ఇప్పుడు రూ.2500 ఉంది. ఇందులో సాదా రకం రూ.1800 ఉంది. ఇలా అన్ని రకాల ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ధరలు స్వల్పంగా పెరిగాయి. కెమికల్స్, ట్రాన్స్‌పోర్టు, అద్దెలు, కూలీల ఖర్చులు పెరగడంతో తయారీలోనే ప్రభావం కనిపించింది. కొన్ని వస్తువుల ధరలు స్వల్పంగా పెరిగితే మరికొన్ని రకాల ధరలు 10 నుంచి 20 శాతం పెరిగాయి. విక్రయాలు పూర్తిగా వాతావరణం మీదే ఆధారపడి ఉంటాయి. అనుకూలంగా ఉంటే పూర్తిగా సేల్ అవుతాయి.

## మాతా,శిశు మరణాలపై సహించేది లేదు



భీమవరం, నవంబర్ 11, మరోఉదయం : జిల్లాలో మాతా, శిశు మరణాలు నివారణకు క్షేత్రస్థాయిలో సకాలంలో సరైన వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. వైద్య సిబ్బంది సరైన సమయంలో వైద్య అందించడంలో శ్రద్ధ చూపడంలో లోపం కనిపిస్తుందన్నారు. కలెక్ట రేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇటీవల సంభవించిన మాతృ, శిశు మరణాలపై వైద్య సిబ్బందిని విచారించారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం కోసం ఆసు పత్రిలో చేర్పిం చడం, ప్రసవానంతరం తల్లి,బిడ్డలకు వైద్యం అ ందించేవరకు ఏ విధమైన అలసత్వం వహించరాదన్నారు. వైద్య సహాయం అందించడంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడంలో వైద్య సిబ్బంది సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. ఈ జూలై నుంచి సెప్టెంబరు వరకు రెండో త్రైమాసికంలో నమోదైన మాతృ మరణాలకు హైపర్ టెన్షన్ ఒక కారణంగా ఉందన్నారు. తల్లి పాలు ఇచ్చే విధానంలో తేడా కారణంగా ఒక శిశువు మరణించిందన్నారు. తణుకు బ్యాంక్ కాలనీకి చెందిన ఆదిమూలం లక్ష్మీ సాయి దుర్గ, నరసాపురం రూరల్ మండలం కొప్పర్రుకు చెందిన ఒడుగు దుర్గ భవాని,అత్తిలికి చెందిన కిక్కర సునీత, పెంటపాడు మండలం ముదునూరుకి చెందిన పోతుమూరు శాంతిప్రియ, తాడేపల్లిగూడెం నరసింహారావు పేటకు చెందిన చింతాడ భారతి, మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ చెందిన అందే రాజరాజేశ్వరి ప్రసూతి మరణాలపై విచారణ నిర్వహించా రు. నలుగురు శిశు మరణాలకు కారణాలను కూడా విశదీ కరించారు. కిక్కిర సునీత మరణంపై అత్తిలి పీహెచ్‌సీ ఏఎన్ఎంకు షోకాజ్ నోటిస్ జారీచేయాలని డీఎండీహెచ్‌వోను ఆదేశించారు. వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చ రించారు. డీఎంహెచ్‌వో, కన్వీనర్ డాక్టర్ డి.మహేశ్వరరావు, డిప్యూటీ డీఎం హెచ్‌వో వరప్రసాద్, నోడల్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, డీసీ హెచ్ఎస్ సూర్యనారాయణ, వైద్యులు కళ్యాణి, ప్రవీణ్ కుమార్, స్వర్ణకుమారి పద్మ, ఐసీడీఎస్ పీడీ సుజాత రాణి, జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

## ఆగని ఇసుక దందా

పాలకొల్లు, నవంబర్ 11, మరోఉదయం : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఇసుక స్టాక్ పాయింట్‌లలోని ఇసుక ధరకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. ఇసుక ర్యాంపుల న్నింటిలోనూ దిగుమతుల నిలిచిపోగా సిద్దాంతం సమీపంలోని నడిపూడి ర్యాంపు నుంచి గత 7వ తేదీ నుంచి ఇసుక ఎగుమతులు మొదలయ్యాయి. అయితే ఇక్కడ స్థానిక లారీలకే ఇసుక ఎగుమతి చేస్తున్నారని ఇతర ప్రాంతాల లారీ యజ మానులు చెబుతున్నారు. దీంతో క్వారీ లారీలన్నింటికీ కిరాయిలు ఉండటం లేదని వాపోతున్నారు. కాగా జిల్లాలోని ఇసుక స్టాక్ పాయింట్‌లలో ఇసుక ధరకు ఒక్క సారిగా రెక్కలు వచ్చాయి. నడిపూడి ర్యాంపులో క్యూబిక్ మీటరు ఇసుక ధర రూ.475 ఉండగా స్టాక్ పాయింట్‌లలో రూ.630లకి అమ్ము తున్నారు. ర్యాంపులలో 5 యూనిట్లు ఇసుక కొనుగోలు రూ.850 నుంచి 9500 ఉండగా స్టాక్ పాయింట్‌లో రూ.12 నుంచి 13 వేలకు అమ్ముతున్నారు.జిల్లాలోని ఒకే ఒక ర్యాంపులో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటలు వరకు దిగుమతులు జరుగుతుండటంతో క్వారీ లారీలకు కిరాయిలు ఉండటం లేదు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో క్వారీ లారీలను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మేసుకుంటున్నారు. ఇసుక అమ్మకాల విధానాలను నిరసిస్తూ శుక్రవారం నుంచి ఉమ్మడి జిల్లాలో క్వారీ



లారీలను నిలిపి వేస్తున్నామని తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ బంద్ కొనసాగుతుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా క్వారీ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావూరి రాజా తెలి పారు. ఇప్పటికే పెరిగిన రోడ్డు ట్యాక్స్‌లు, డీజిల్ ధరలతో లారీ యజమానులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని రానున్న రోజుల్లో అయినకాడకు లారీలు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాలో ఇసుక అమ్మకాలు పారదర్శకం చేయాలని డిమాండ్ చేశారు.

## పొలాలపై ఏనుగుల స్వైరవిహారం



రామకుప్పం/కుప్పం, నవంబర్ 11, మరోఉదయం : రామకుప్పం మండలం ననియాలతాండా గ్రామ సమీప పొలాలపై బుధవారం రాత్రి ఏనుగులు స్వైరవిహారం చేశాయి. మూడు ఏనుగులు అర్ధరాత్రి పొలాల్లో సంచరిస్తూ తిన్నంతగా తిని ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో కామరాజనాయక్, రాఘవనాయక్, ఆనందనాయక్, కుమార్‌నాయక్‌లకు చెందిన వరి, రాగి పంటలు ధ్వంసమయ్యాయి. వారంక్రితం వరకు ఎస్.గొల్లపల్లె గ్రామ సమీప పొలాలపై దాడులు చేస్తూ విధ్వంసం సృష్టించిన ఏనుగులు, ప్రస్తుతం ననియాలతాండా పొలాలపై దాడులకు పాల్పడటంతో ననియాల, ననియాలతాండా, నారాయణపురం, ఆరిమానిపెంట, 89పెద్దూరు తదితర గ్రామాల రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి ఏనుగులు పంటల వైపు రాకుండా అడవిలోనే ఉండేలా కట్టడి చేయాలని వారు కోరుతున్నారు. కుప్పం మండలం ఉర్లఓబునపల్లె పంచాయతీ పరిధిలో గజరాజుల సంచారం అధికంగా ఉంటోంది. తరచూ ఏనుగులు బేటరాయకొండ సమీప పొలాల్లోకి వస్తూ అక్కడి పంటలకు అపార నష్టం కల్గిస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

## తప్పుల కుప్పలు..!ఓటరు

ధర్మవరం, నవంబర్ 11, మరోఉదయం : ఓటరు జాబితా తప్పుల తడకగా ఉంది. మున్సిపాలిటీ ఓటర్ల జాబితాపై ఇంటింటి పరిశీలన చేపట్టినప్పటికీ తప్పులు కుప్పలుగా వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల కమిషన విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. రెండు రోజులుగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో వెలుగులోకి వచ్చాయి. ఒక పంచాయతీకి సంబంధించిన ఓట్లు నియోజకవర్గ కేంద్రమైన ధర్మవరం మున్సిపాలిటీలో నమోదు కావడం గమనార్హం. బత్తలపల్లి మండలం అప్రాచెరువు గ్రామంలో మాచిరెడ్డిగారి ఈశ్వర్‌రెడ్డి, ఆయన భార్య సులోచన ఓట్లు ఉన్నాయి. వారి ఓట్లు ధర్మవరం మున్సిపాలిటీలోని ఎస్‌బీఐ కాలనీలోగల బూత నంబర్ 201లో కూడా ఉన్నాయి. 201వ నంబర్ బూతలో ముకుంద పేరుతో రెండు చోట్ల ఓటు నమోదైంది. 201వ నంబర్ బూతలో ఏడాది క్రితం సి.వెంకటరామిరెడ్డి, జి.క్రిష్ణమూర్తి, పీ.ఆదినారా యణరెడ్డి, కర్నాటకం అనూష మృతిచెందినా.. ఓటరు జాబితాలో పేర్లు మాత్రం నమోదయ్యాయి. ఫారం-6 కింద సంబంధిత గ్రామానికి చెందిన ఓటర్లు దరఖాస్తు చేసుకుంటే మున్సిపాలిటీలో ఓటు ఎలా నమోదైందని టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ సానుభూతిపరులు కావడంతోనే ఇలా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబుల్ ఎంట్రీలు, మృతులు, శాశ్వతంగా ఊరు వదిలి వెళ్లిన వారు, వివాహం అయి వెళ్లిపోయిన వారి ఓట్లు జాబితాలో అలాగే ఉండటం అనుమానాలకు తావిస్తోంది. జాబితాలో అవకతవకలపై ఓటరు వెరిఫికేషన సమయంలోనే కొందరు బీఎల్‌ఓల పనితీరుపై అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్లు టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు. తుది ఓటరు జాబితాలో అవకతవకలపై వెంటనే అధికారులు విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు కోరుతున్నారు.

## పల్లెల్లో చదువుకు కరువు కాటు



కోసిగి, నవంబర్ 11, మరోఉదయం : కరువు అన్ని రంగాలను కుప్పకూల్చేస్తుంది. భవిష్యత్ జీవితాన్ని కూడా కకావికలం చేస్తుంది. వానల్లేక, పంటలు పండక, సొంతూరిలో పనులు లేక జిల్లాలోని పశ్చిమ ప్రాంత పల్లెలన్నీ వలస పోతున్నాయి. తల్లిదండ్రులతోపాటు పిల్లలూ చదువు వదిలేసి వలస పోక తప్పడం లేదు. చదువుకొని జీవితాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన విద్యార్థుల చదువుకు కరువు కాటేసింది. వాళ్ల భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలిగింది. కోసిగి మండలంలో ఇప్పటికే 20 వేల కుటుంబాలు వలస వెళ్లాయి. పొట్టపోసుకోడానికి వలస వెళ్లే తల్లిదండ్రులతోపాటు పిల్లలూ బయల్దేరి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు వలస వెళ్లడంతో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు గణనీయంగా తగ్గిపోయింది. దాదాపు 50 శాతానికి పైగా విద్యార్థుల హాజరు శాతం తగ్గినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది కోసిగి మండలంలో కరువు వల్ల ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయ్యాయి. గ్రామాల్లో ఏ వీధి చూసినా.. ఏ ఇల్లు చూసినా తాళాలే కనిపిస్తున్నాయి. విద్యార్థులతో కళకళలాడాల్సిన పాఠశాల తరగతి గదులు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. తమ స్నేహితులు కనిపించకపోవడంతో తోటి విద్యార్థులు విచారంతో ఉన్నారు. కోసిగిలోని 6వ వార్డులో ఉన్న ఎంపీపీఎస్ రంగప్పగట్టు ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులు 200 మంది దాకా ఉన్నారు. వీరిలో 90 మంది విద్యార్థులు మాత్రమే హాజరవుతున్నారు. దాదాపు 50 శాతం హాజరు తగ్గినట్లు హెచ్ఎం భాస్కర్ రెడ్డి తెలిపారు. 1వ తరగతిలో 26 మందికి గాను ఏడుగురే హాజరయ్యారు. మిగతా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి వలస వెళ్లినట్లు తెలుస్తోంది. 5వ తరగతిలో 46 మంది విద్యార్థులు ఉండగా.. 26 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ పాఠశాల గాక.. ఎంపీపీఎస్ హిందూ గర్ల్స్ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 464 మంది విద్యార్థులకు గాను 247 మంది మాత్రమే హాజరయ్యారు. మండలంలో మొత్తం 11 జిల్లా పరిషత్ పాఠశాలలు ఉండగా.. 4,200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో సగానికి పైగా విద్యార్థులు వలస వెళ్లారు. 33 ప్రాథమిక పాఠశాలల్లో 7,630 మంది విద్యార్థులకుగాను వీరిలో దాదాపు 60 శాతం పైగా విద్యార్థులు తల్లిదండ్రుల వెంట వలస వెళ్లారు. అలాగే రెండు ప్రాథమికోన్నత పాఠశాలల్లో 890 మంది విద్యార్థులకు గాను సుమారు 400 మంది విద్యార్థులు వలస వెళ్లారు.

## ఉపాధి పనుల్లో అవినీతిని సహించం

కల్లూరు, నవంబర్ 11, మరోఉదయం : ఉపాధి హామీ పనుల్లో అవినీతిని సహించ బోమని డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి అన్నారు. కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడీఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 16వ విడత సామాజిక తనిఖీ, బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా మండలంలోని 18 గ్రామాల్లో ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు చేపట్టిన ఉపాధి పనులను సభకు చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా దాదాపు రూ.5 కోట్ల రూపాయలను ఖర్చుచేసి 2.20 లక్షల పనిది నాలు కల్పించినట్లు ఏపీవో మద్దేశ్వరమ్మ తెలిపారు. అనంతరం డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనులకు కూలీలు రాకపోయినా సంత కాలు చేయ డమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని బస్తిపాడు, బొల్లవరం, తడకనపల్లి గ్రామాల్లో రీప్లాంటేషన్ చే యించడంలో అలసత్వం తగదన్నారు.

# పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయండి

ఎల్.ఎన్.పేట నవంబర్ 11, మరోఉదయం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు అమ్మకానికి తయారు చేసిన ధాన్యాన్ని వ్యవసాయశాఖ సిబ్బంది తేమ,దూళిశాతాన్ని గుర్తించి ఎ, బి గ్రేడ్లుగా నిర్ధారించి రైతుల నుంచి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జేసీ ఎం.నవీన్ ఆదేశించారు. మండలంలోని చిన్నకొల్లివలస ఆర్అండ్ఆర్కాలనీ ఆర్బీకేలో వ్యవసాయశాఖ సిబ్బందికి ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుల యాజమా న్యాల నుంచి ఎటువంటి ఇబ్బందులున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ ఆర్.అప్ప లరాజుకు సూచించారు. కార్యక్రమంలో ఏవో పి.లతాశ్రీ, డీఎం. శ్రీనివాసరావు, సీఎస్డీటీ బి. కిషోర్, ఆర్ఐ గవరయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు అమ్మకానికి తయారు చేసిన ధాన్యాన్ని వ్యవసాయశాఖ సిబ్బంది తేమ,దూళిశాతాన్ని గుర్తించి ఎ, బి గ్రేడ్లుగా నిర్ధారించి రైతుల నుంచి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జేసీ ఎం.నవీన్ ఆదేశించారు. గురువారం మండలంలోని చిన్నకొల్లివలస ఆర్అండ్ఆర్కాలనీ ఆర్బీకేలో వ్యవసాయశాఖ సిబ్బందికి ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుల యాజమాన్యాల నుంచి ఎటువంటి ఇబ్బందులున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ ఆర్.అప్ప లరాజుకు సూచించారు.

## 'జిల్లా కేంద్రం నుంచే గుర్తింపు కార్డులివ్వాలి'



వత్సవాయి నవంబర్ 11, మరోఉదయం : డప్పు కళాకారులకు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ద్వారానే గుర్తింపు కార్డులివ్వాలని ఎపి డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కుటుంబరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు వత్సవాయి మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయ అధికారి ఎస్.రాజు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ 2006 నుండి ఎపి డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా 2013లో డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు సాధించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్, రాష్ట్రం విడిపోయాక విజయవాడ నుండి ఇస్తూ వచ్చిన ప్రభుత్వ గుర్తింపు కార్డులను తిరిగి పోరాటం ద్వారా జిల్లా కేంద్రాల నుండే ఇచ్చే విధంగా సాధించామన్నారు. నేడు మళ్లీ విజయవాడ నుండి ఇస్తామంటున్న ప్రకటన ద్వారా నిరక్షరాస్యులైన దళిత డప్పు కళాకారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. జిల్లా కేంద్రం నుంచే గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ హనుమంతరావు, బి.రాము, జి.ఆదాం, వి.వెంకటరత్నం, కె.వీరబాబు, బెంజమిన్, బాబు, నాగేశ్వరరావు, ప్రభాకర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి ధాన్యం కొనుగోళ్లు




కష్ణా నవంబర్ 11, మరోఉదయం : జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు అంతా సిద్ధంగా ఉండాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత అధికా రులదేనని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. కలెక్టరేట్లోని తన చాంబర్లో పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 317 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు ఆధారంగా జిల్లాలో 10.5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇది దష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ముందు నుంచే అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గత ఏడాది ధాన్యం సేకరణలో ఎదురైన సమస్యలను దష్టిలో ఉంచుకుని, అవి మరల పునరావతం కాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 14 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతాయని, ఆ ప్రకారంగా అవసరమైన గోనె సంచులు, ధాన్యం రవాణా వాహనాలు, జిపిఎస్ ట్రాకింగ్ పరికరాలు మరోసారి పరిశీలించుకోవాలని చెప్పారు. ఇప్పటికే తొలి దశగా రెండు లక్షలకు పైగా గోనె సంచులను ఆయా రైతు భరోసా కేంద్రాలకు చేర్చడం జరిగిందని, 300కు పైగా రవాణా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్తూ పరిస్థితులకు అనుగుణంగా వీటి సంఖ్యను పెంచుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారిణి వి.పార్వతి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

కెవిబిపురం నవంబర్ 11, మరోఉదయం : 39 పంచాయతీలు ఉన్న కేవిబిపురం మండ ల ప్రజలకు వర్షా కాలంలో వచ్చే వ్యాధులపై ఏఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని డాక్టర్ కటారి కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధు లపై గ్రామాలలో ప్రజలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాకాలంలో ముఖ్యంగా రెండు కారణాల వల్ల వ్యాధులు వస్తాయని అవి ఒకటి కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులు, రెండవది దోమల ద్వారా వచ్చే వ్యాధులు, కలుషితమైన నీరు ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల టైఫాయిడ్, విరోచనాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. దోమల వల్ల మలేరియా, వైరల్ ఫీవర్ , డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్ర పరచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కొంత వరకు వ్యాధులను అరికట్ట వచ్చునని వైద్య సిబ్బంది సూచించారు. వాటిని పాటిస్తే వ్యాధుల బారి నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేసు ఏదైనా...కాసులు రాలాల్సిందే!



విశాఖపట్నంనవంబర్ నవంబర్ 11, మరోఉదయం : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఒక సబ్ డివిజన్ అధికారి వ్యవహారశైలిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేసు ఏదైనా...కాసుల కోసం సదరు అధికారి పరితపిస్తుంటారని పేర్కొంటున్నారు. ప్రైవేటు వ్యక్తి ద్వారా తన కార్యాలయంలో ఇలాంటి వ్యవహారాలను చక్కబెడుతున్నారని చెబుతున్నారు. సదరు అధికారికి అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో ఉన్నతాధికారులు సైతం చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. నగర పోలీస్ కమిషనరేట్లో కొంతమంది అధికారులు, సిబ్బంది బరితెగించి వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులను పెట్టుకుని వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలో అత్యంత డిమాండ్ కలిగిన ఒక సబ్డివిజన్లో పనిచేస్తున్న అధికారి ఆగడాలు మరీ శ్రుతిమించుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు వచ్చే సివిల్, చీటింగ్ కేసుల్లో ముఖ్యమైన వాటిని సంబంధిత స్టేషన్ల సీఐలు తమ ఉన్నతాధికారి దృష్టిలో పెట్టాల్సి ఉంటుంది. దీనిని సదరు అధికారి అవకాశంగా తీసుకుని ఏదో ఒక వర్గం నుంచైనా వీలైనంత రాబట్టుకుని సెటిల్మెంట్లు చేస్తున్నట్టు పోలీసులే చెబుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వైసీపీలోని ముఖ్య నేతల అండదండలతో సదరు అధికారి ఉత్తరాంధ్రలో తొలిసారిగా పోస్టింగ్ తెచ్చుకున్నారు. వచ్చినప్పటి నుంచి వసూళ్లలోనే మునిగితేలుతున్నారు. కొద్దిరోజుల కిందట ఆయన సబ్డివిజన్ పరిధిలోని ఒక స్టేషన్కు చీటింగ్ అభియోగంపై ఫిర్యాదు అందింది. ఒక వ్యక్తి ఎక్కువ వడ్డీ ఆశ చూపించి తమ నుంచి పెద్దమొత్తంలో డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారంటూ కొంతమంది ఫిర్యాదు చేశారు. వీరిలో ఒకరు అనకాపల్లి జిల్లాలోని పోలీస్ ఉన్నతాధికారి ద్వారా సదరు అధికారికి ఫోన్ చేయించారు. అదేరోజు బాధితుడు నేరుగా ఆ అధికారిని కలిసి అనకాపల్లి జిల్లా పోలీస్ ఉన్నతాధికారి ఫోన్ చేసింది తన కోసమేనంటూ పరిచయం చేసుకున్నారు. బాధితుడు ఇచ్చిన వివరాల ప్రకారం చీటింగ్ చేశారనే అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తిని తన కార్యాలయానికి పిలిపించారు. ఉద్యోగాలిప్పిస్తానంటూ వందల మంది నుంచి రూ.కోట్లలో డబ్బులు వసూలు చేశావంటూ బెదిరించారు. తాను ఎవరి నుంచి డబ్బులు వసూలు చేయలేదని బాధితుడు చెప్పగా, తీవ్రస్థాయిలో దుర్భాషలాడి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. చివరకు ఫిర్యాదుదారుడు, చీటింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి రాజీ కుదుర్చుకున్నారు. మూడు నెలల్లో డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించినందున రాతపూర్వకంగా ఫిర్యాదు చేయలేనంటూ బాధితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయినప్పటికీ చీటింగ్ అభియోగంపై స్టేషన్కు తీసుకువచ్చిన వ్యక్తి నుంచి సదరు అధికారి రూ.పది లక్షలు డిమాండ్ చేయడంతో కార్యాలయంలోని సిబ్బందే విస్తుపోయారు. చివరకు ఒక ప్రైవేటు వ్యక్తిద్వారా రూ.లక్ష తీసుకుని సదరు వ్యక్తిని విడిచిపెట్టారు. అలాగే ఒక ట్రాన్స్పోర్ట్ కంపెనీపై ఫిర్యాదులు వస్తున్నాయంటూ ప్రతినిధిని పిలిచి బెదిరించి నెలవారీ మామూళ్లు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. అలాగే ఆ సబ్డివిజన్ పరిధిలో ఏదైనా కేస్ను రిఫర్ (మూసేయాల్సివస్తే) కోసం తమ నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తున్నట్టు కొంతమంది సీఐలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే కేసును రిఫర్ చేయకుండా వదిలేస్తున్నారని, దీంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఉన్నతాధికారుల నుంచి చీవాట్లు తినాల్సి వస్తుందనే భయంతో ఎంతో కొంత ఇచ్చి పని జరిపించుకుంటున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉన్నతాధికారులకు కూడా సదరు అధికారి వసూళ్ల పర్వంపై పూర్తిసమాచారం ఉన్నప్పటికీ కీలకంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయనే భావనతో చర్యలకు వెనకడుగు వేస్తున్నట్టు డిపార్టుమెంట్లో చర్చ


# బాణసంచా షాపుల ఏర్పాటులో దళారుల దందా



విశాఖపట్నం, నవంబర్ 11, మరోఉదయం : దీపావళి ఈ ఏడాది కొంతమంది దళారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. సాధారణంగా పండక్కి నగరవాసులు తమ తమ స్థోమతకు తగ్గట్టు బాణసంచా కొనుగోలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విక్రయాలు రూ.కోట్లలో జరుగుతుంటాయి. అందుకే బాణసంచా దుకాణాలకు ఏటా భారీ పోటీ ఉంటుంది. ఈ సంవత్సరం దీనిని కొంతమంది సొమ్ము చేసుకునే పనిలో పడ్డారు. యూనియన్ల పేరుతో పదుల సంఖ్యలో దుకాణాలకు దరఖాస్తులు పెట్టి ఆయా శాఖల అధికారులను ప్రసన్నం చేసుకుని అనుమతులు తీసుకున్నారు. వాటిని దుకాణం కోసం ఆరాటపడే వారికి విక్రయించుకుంటున్నారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలపై ప్రభుత్వం కొన్ని నిబంధనలు విధిస్తుంది. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా దుకాణాలు ఏర్పాటుచేసుకోవాలంటూ... అందుకు పలు మార్గదర్శకాలు విడుదల చేస్తుంది. అది కూడా పోలీసులు ఎంపిక చేసిన ప్రాంతంలో మాత్రమే ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ముందుగా స్థల యజమాని నుంచి ఎన్ఓసీ తీసుకోవాలి. అనంతరం పోలీస్, జీవీఎంసీ, అగ్నిమాపక శాఖ, ఏపీఈపీడీఎల్ వంటి సంస్థల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాలు తీసుకోవాలి. అన్నిశాఖల నుంచి అనుమతి లభించిన తర్వాత గుర్తింపు పొందిన ఎలక్ట్రీషియన్తో విద్యుత్ సరఫరా పనులు చేయించుకోవాల్సి ఉంటుంది. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పోలీసులు పొందుపరిచిన మార్గదర్శకాల ప్రకారం దుకాణాలకు జింక్ షీట్లను మాత్రమే వాడాలి. దుకాణానికి, దుకాణానికి మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలి. అయితే దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాల ఏర్పాటులో అనుభవం కలిగిన కొంతమంది వ్యాపారులు...ఈ ఏడాది అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు కలిసి కొత్త వ్యూహానికి తెరలేపారు. ఏయూ ఇంజనీరింగ్ మైదానం, ఎంవీపీ కాలనీలోని అల్వార్దాస్ కాలేజీ మైదానాలను ఆయా యాజమాన్యాల నుంచి ముందే అద్దెకు తీసేసుకున్నారు. ఆ పత్రాలను చూపించి ఆరు యూనియన్లుగా విడిపోయి 153 దుకాణాల ఏర్పాటుకు బినామీ పేర్లతో పోలీస్, జీవీఎంసీ, అగ్నిమాపక శాఖలకు దరఖాస్తు చేశారు. అక్కడి నుంచి ఇంకా అనుమతులు రాకముందే దుకాణాలు ఏర్పాటు బాధ్యతను ఒక కాంట్రాక్టర్ అప్పగించేశారు. అనుమతులు రాగానే ఒక్కో దుకాణాన్ని అప్పగిస్తామంటూ ఆశావహులకు అమ్మకానికి పెట్టారు. రూ.1.5 లక్షలు ఇస్తే అనుమతులు నుంచి దుకాణం ఏర్పాటుచేయడం వరకూ అంతా తామే చూసుకుంటామంటూ ఆఫర్ ఇస్తున్నారు. ఇలా గురువారం ఉదయానికే ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటుచేసిన 153 దుకాణాలు అమ్ముడైపోవడం విశేషం. ఇంకా ఎవరైనా దుకాణం కావాలని ఫోన్ చేస్తే ఏయూ మైదానంతోపాటు ఎంవీపీ కాలనీలో కూడా ఖాళీలు లేవంటూ బదులిస్తున్నారు. అప్పటికీ ఎలాగైనా ఒక దుకాణమైన ఇప్పిస్తే...మీరు అడిగినంత ఇచ్చేస్తామంటే ఎంవీపీ కాలనీలోని దుకాణాలు ఏవైనా ఖాళీ అయితే చెబుతామని, టచ్లో ఉండాలని సూచిస్తున్నారు. దుకాణం ఏర్పాటుకే రూ.1.5 లక్షలు ఇస్తున్నారంటే బాణసంచా ధరలు ఏ స్థాయిలో పెంచి అమ్ముతారోనని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

# గ్రామీణ ప్రాంతంలో పడకేసిన స్థిరాస్తి వ్యాపారం

చోడవరం, నవంబర్ 11, మరోఉదయం : గ్రామీణ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడకేసింది. భూముల క్రయవిక్రయాలు తగ్గిపోయాయి. వేసిన లేఅవుట్లలో ప్లాట్లు అమ్ముకోవడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు నానాపాట్లు పడుతున్నారు. కొంతమంది రియల్టర్లు పెట్టుబడి కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తక్కువ రేటుకు స్థలాలను తెగనమ్ముకుని నష్టపోతున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో ఏడాది క్రితం వరకు భూముల కొనుగోలు దారులు, అమ్మకందారులు, మధ్యవర్తుల హడావుడితో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. జాతీయ రహదారి పక్కనున్న మండలాలతోపాటు చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో రోడ్డు పక్కన ఉన్న భూములే కాకుండా, ప్రధాన రహదారికి దూరంగా ఉన్న భూములను కూడా కొనుగోలు చేసి వెంచర్లు వేసేవారు. సబ్రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద క్రయవిక్రయదారులతో సందడిగా వుండేది. ఇదంతా ఏడాది క్రితం నాటి మాట. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా మందగించింది. భూముల కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోయాయి. గతంలో వేసిన లేఅవుట్లలో ప్లాట్లు అమ్ముడుపోక ఏం చేయాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పాలుపోవడంలేదు. కొంతమంది రియల్టర్లు అప్పులు చేసి భూములు కొనుగోలు చేశారు. లేఅవుట్లలో స్థలాలు అమ్ముడుపోకపోవడం, తెచ్చినర అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండడంతో తక్కువ రేటుకు స్థలాలను అమ్మేస్తున్నారు. మొత్తంగా చేస్తే నష్టమే తప్ప లాభం లేదని అంటున్నారు. ప్రభుత్వమే భూముల



విలువను విపరీతంగా పెంచేయడం, ఇందుకు అనుగుణంగా స్థలాల రేట్లు నిర్ధారించాల్సి రావడం వంటి కారణాల వల్ల లేఅవుట్లలో స్థలాలు అమ్ముడుపోవడంలేదని రియల్టర్లు వాపోతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ల లేఅవుట్లలో స్థలాల అమ్మకాలు/ కొనుగోళ్లు దాదాపు సగానికి పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్లు తగ్గిపోయి సబ్రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద హడావుడి తగ్గిపోయింది. డాక్యుమెంట్ రైటర్లు సైతం ఖాళీగా వుండాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగైదు నెలల క్రితం వరకు చోడవరం ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ప్లాట్ల విక్రయాలు/ కొనుగోళ్లకు సంబంధించి రోజుకు 50 వరకు రిజిస్ట్రేషన్లు వుండగా, ప్రస్తుతం రోజుకు పది రిజిస్ట్రేషన్లకు మించి వుండడంలేదు. ఇవి కూడా కుటుంబ సభ్యుల మధ్యన పంపకాలు, గిఫ్టట డీడ్లే ఎక్కువగా ఉంటున్నాయి.

# 'రక్షణ' భటులు 'కరువు'

తిరుపతి నవంబర్ 11, మరోఉదయం : రక్షకభటులు. 24ఐ7 వీరు విధుల్లో ఉండాల్సిందే.. ఆకలి, నిద్ర టైం టు టైం ఉండదు.. ప్రోటోకాల్ డ్యూటీ అంటే ఇక చెప్పాల్సిన పనిలేదు.. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్లే వరకూ వెనకంటే ఉండాలి. ఇక ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో అయితే నిర్బంధాలు సరేసరి.. ప్రతిపక్ష నేతలు ఆందోళనలకు పిలుపునిచ్చిన వెంటనే పోలీసులు వెళ్లి వారి ఇళ్ల ముందు వాలిపోవాల్సిందే. ఆ పిలుపు పూర్తయ్యేంత వరకూ ఆ నాయకుడు గృహ నిర్బంధంలో ఉండేలా చూసుకోవాల్సిందే. ఆందోళనలు సక్సెస్ కాకుండా చూడాల్సిందే. సమాజానికి రక్షణ, ప్రజలకు భద్రత, చట్టాన్ని కాపాడడం, నేరాలను రూపుమాపడం వీరి ప్రధాన విధి. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా ముందుండే వ్యక్తులు వీరు. మహిళలు, పిల్లలు, వృద్దులు, ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు అందరికి మేమున్నామనే భరోసా ఇచ్చే బాధ్యులు. కానీ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి నగరంలో వీరి జాడ అంతంత మాత్రమే. మూడున్నర లక్షల మంది నగర వాసులకు కేవలం 450 మంది పోలీసులే దిక్కు. వీరిలోనూ సగానికిపైగా ప్రొటోకాల్ విధులకే పరిమితం అవుతుండడంతో అటు నేరాలను, ఇటు ట్రాఫిక్ను నియంత్రించడం పోలీసులకు కష్టతరంగా మారుతుంది. పైగా ఖాళీ పోస్టులు, అదనపు పోస్టులు భర్తీకి ఉన్నతాధికారులు పెద్దగా స్పందించకపోవడం గమనార్హం. తిరుపతి పుణ్యక్షేత్రం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రం. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా నిత్యం వేలాది మంది యాత్రికులు నగరానికి వస్తుంటారు. ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న తిరుపతి ఇప్పుడు నగర పాలక సంస్థగా విస్తరించింది. ఇటు రేణిగుంట, తిరుచానూరు, అటు చంద్రగిరి వరకు నగర పరిధి పెరిగింది. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మూడున్నర లక్షల మంది జనాభా నివశిస్తున్నారు. వీరికి తోడు ప్రతి రోజూ లక్ష మంది యాత్రికులు బయట ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. అదనంగా తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలు, పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల నుంచి, సమీప జిల్లాల నుంచి వైద్యసేవల కోసం, విద్య, కోసం, వ్యాపారం కోసం, వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహించేందుకు, జిల్లా అధికార యంత్రాగాన్ని కలిసేందుకు సుమారు 50వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. అంటే ప్రతి రోజూ ఎంతలేదన్నా 5 లక్షల మందికిపైగా జనాభా తిరుపతిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత మంది జనాభాకు రక్షణ కల్పించడం, ఇంత పెద్ద నగరంలో ప్రతి మూల మూలన భద్రతను ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించడం, నిత్యం వచ్చే లక్షలాది వాహనాలను అదుపు చేసి, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడం కత్తిమీద సాములాంటిది. ఇంత పెద్ద నగరంలో నేరనియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కేవలం 450 మంది లోపే పోలీసు సిబ్బంది (అధికారులతో కలిపి) ఉండడం గమనార్హం. అందులోనే తిరుపతి, తిరుమలకు వచ్చే ప్రముఖులకు ప్రొటోకాల్ విధుల నిమిత్తం సగానికిపైగా సిబ్బందిని కేటాయించడంతో 150 నుంచి 200 మంది సిబ్బంది వరకు నగరం మొత్తం విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. తిరుపతిలో ఈస్టు పోలీసు స్టేషన్, అలిపిరి, వెస్టు పోలీసు స్టేషన్, ఎస్వియు క్యాంపస్, తిరుపతి రూరల్ (ఎంఆర్పల్లి) పోలీసు స్టేషన్తో పాటు ట్రాఫిక్, క్రైమ్ పోలీసు స్టేషన్లు ఉన్నాయి. తిరుపతి నగరంలో 50 డివిజన్లలో 3 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. నగరంలో 7 విశ్వవిద్యాలయాలు, జిల్లాకలెక్టరేట్, ఎస్పి కార్యాలయం, వందలాది డిగ్రీ, పిజి, ఇంటర్ కళాశాలలకు వేలాది ప్రయివేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయి. పదుల సంఖ్యలో ప్రముఖ ఆలయాలు, వీటన్నిటికి అరాకొర సిబ్బంది దిక్కు. వీరిలోనూ కొంత మంది సిబ్బంది వివిధ కేసుల దర్యాప్తు నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. అరాకొర సిబ్బందితో పెరుగుతున్న వాహనాల తాకిడిని తట్టుకుని ట్రాఫిక్ను నియంత్రించడం ఒక సవాలే. అదనపు సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులు దృష్టిపెట్టకపోవడంతో పోలీసు సిబ్బందికి అదనపు విధులు, పనిఒత్తిడి తప్పడం లేదు. ఇక నైనా జిల్లా అధికారులు స్పందించి పోలీసు సిబ్బందిని పెంచి, అదనపు పోస్టులను భర్తీ చేసి, నగర వాసులకు రక్షణ పెంచాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు.

## నీరు వృధా... బతుకు వ్యథ..!

యర్రావారిపాలెం నవంబర్ 11, మరోఉదయం : తలకోన.. జిల్లాలోనే ఆహ్లాదకరమైన చల్లని ప్రాంతం.. ఎంతటి ఎండాకాలమైనా ఇక్కడి జలపాతం ప్రవహిస్తూనే ఉంటుంది. అదే వర్షాకాలమైతే చెప్పాల్సిన పనిలేదు. తలకోన అందం చూడతరం కాదు.. అయితే తలకోన దిగువ భాగంలోని ఉస్తికాయలపెంట గ్రామ పంచాయతీలో మాత్రం కరువు విలయతాండవం చేస్తుంది. ప్రకృతి కరుణించి వర్షం కురిసినా నీటిని నిల్వ ఉంచుకోలేక దశాబ్దాలుగా పంటల సాగుకు, తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. మెట్ట ప్రాంతం కావడం, చెరువులు, వంకలు, వాగులు పూడిపోవడంతో వర్షపు నీరు నిలిచే పరిస్థితి లేదు. చిన్నసన్న కారు రైతులు లక్షలు పెట్టి బోర్లు, విద్యుత్ కనెక్షన్లు తీసుకోడానికి ఆర్థిక స్థోమత లేక విలవిలలాడుతున్నారు. దీనికంతటికీ పరిష్కారంగా గ్రామ సమీపంలో ఆర్లపెంట వంకకు అనుసంధానం చేస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తే తమ ప్రాంతాన్ని కరువు నుంచి విముక్తి చేయవచ్చని ప్రజలు ప్రాధేయపడుతున్నారు. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో కురిసే వానంతా తలకోన నుంచి వంకలు, వాగులు ద్వారా ప్రవహిస్తూ దిగువకు వృధాగా పోతోంది. ఈ నీటిని నిల్వ ఉంచుకోడానికి ఆర్లపెంట వంకను ప్రాజెక్టుగా నిర్మించితే 28 చెరువులకు నీరు చేరుతుంది. ఫలితంగా 800 ఎకరాలు ఆయకట్టుతో పాటు బోర్లపై ఆధారపడుతున్న 2వేల ఎకరాలకు పంటలు పండించుకోడానికి అవకాశం ఉంది. ఉస్తికాయలపెంట ప్రాంతంలో 28 గ్రామాలలో 704 కుటుంబాలు ఉన్నాయి. 3వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. 677 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వీరికి సాగునీరు లేక కొంతమంది కూలీలుగానూ, మరికొంతమంది పట్టణాలకు పనుల కోసం వలస వెళుతున్నారు. చెరువుల పూడికతీత పనులు చేస్తే నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది.

## 14 నుంచి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు



చిలీపట్నం, నవంబర్ 11 మరోఉదయం : కృష్ణా జిల్లాలో ఈనెల 14వ తేదీనుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించనున్నట్టు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. కలెక్టర్ ఛాంబరులో పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణాశాఖల అధికారులతో ఆయన ధాన్యం కొనుగోలుపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 317 రైతుభరోసా కేంద్రాలద్వారా ఖరీఫ ధాన్యం కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు ఆధారంగా జిల్లాలో 10.50లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనాగా ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ధాన్యం కొనుగోలుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గోనెసంచులు, ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు, జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ నెలాఖరు నాటికి ధాన్యం పెద్దఎత్తున ఆర్బీకేలకు వస్తుందని, ఎక్కడా ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలన్నారు.? ధాన్యంకాటా పనులను, రవాణా కోసం వాహనాలను రైతులు సొంతంగా ఏర్పాటు చేసుకున్నా సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేకయాప త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు కోతకోసేముందే ఆర్బీకేలలో సమాచారం ఇవ్వాలని, ధాన్యంలో తేమశాతం 17పాయింట్లు ఉండేలా ఆరబెడితే పూర్తిస్థాయి మద్ధతుధర వస్తుందన్నారు. రైతుభరోసా కేంద్రం నుంచి ధాన్యం మిల్లుకు చేరిన తరువాత రైతులు బిల్లుల కోసం మిల్లర్లచుట్టూ తిరగనవసరం లేదని, నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. గ్రేడ్-ఎ రకం ధాన్యం 75కిలోల బస్తాకు రూ.1637లు మద్దతు ధరగా లభిస్తుందన్నారు. ధాన్యం విక్రయాల్లో ఏమ్మైనా ఇబ్బందులు ఎదురైతే టోల్‌ఫ్రీ నెంబరు 1967 తెలియజేయవచ్చని అన్నారు. సమావశంలో జేసీ అపరాజిత సింగ్, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజరు ఎ.శ్రీధర్, డీఎసవో పార్వతి, వ్యవసాయశాఖ జేడీ ఎన్.పద్మావతి, డీసీవో ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ పాట్లు

తాడేపల్లిగూడెం నవంబర్ 11 మరోఉదయం : తణుకు ప్రాంతంలో ఓ వెంచర్ వేసిన రియల్ వ్యాపారి రైతు వద్ద కొంత సొమ్ము ఇచ్చి పొలాన్ని అభివృద్ధి చేశాడు. అయితే అక్కడ అనుమతుల నుంచి అభివృద్ధి వరకూ భారీగా పెట్టుబడి పెట్టాడు. తీరా ఆ స్థలాల అమ్మకానికి పెడదామనుకునే సరికి కొనుగోలుదారులు లేక డీలా పడిపోయాడు. ముందు చూస్తే నుయ్యి.. వెనుక చూస్తే గొయ్యి అన్న చందంగా ఆ వ్యాపారి పరిస్థితి తయారైంది. ప్రాంతానికి చెందిన ఓ రియల్టర్ కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఇళ్ల స్థలాలు అమ్మకం, కొనుగోళ్లు చేస్తూ మంచి పేరు పొందాడు. ఆయన ఆర్థికంగా పుంజుకున్నప్పటికీ పెద్ద నోట్ల రద్దు, కరోనాతోపాటు ప్రజా వ్యతిరేకంగా సాగుతున్న వైసీపీ పాలనతో జనంలో డబ్బు మారకం తగ్గింది. మరోవైపు రిజిస్ట్రేషన్ విలువ పెరగడం, స్థలాల ధరలు గణనీయంగా పడిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యాడు. దీంతో ఆ రియల్టర్ ఏకంగా రాష్ట్రాన్ని వదిలి హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లి అక్కడ వ్యాపారం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలోనే చాలా మంది ఉన్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన పెనుగొండ హర్షవర్ధన్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లక్షలు పెట్టుబడి పెట్టాడు. వ్యాపారం ఆశాజనకంగా లేకపోవడం.. కొన్న ఫ్లాట్స్ నెలల కొద్దీ లావాదేవీలు జరగకపోవడం.. ఇంటి వద్ద ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడం వంటి కారణాలతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం గత కొంత కాలంగా ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా మంది రియల్టర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. గతమెంతో ఘనం అన్న ఈ నానుడి ప్రస్తుతం రియల్ వ్యాపారానికి సరిగ్గా అతికినట్టు సరిపోతుంది. గతంలో భారీగా లాభాలు ఆర్జించాలన్నా.. కొంత మెరుగ్గా వ్యాపారం చేయాలంటే ఎంచుకున్న ఏకైక మార్గం రియల్ఎస్టేట్. ఈ వ్యాపారంలో గతంలో భారీగా లాభాలు గడించిన వ్యాపారులు ప్రస్తుతం లావాదేవీలు జరగక, కొనుబడులు లేక కొనుగోలు దారులు రాక.. పెట్టిన పెట్టుబడులు చేతికందక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. దీంతో రియల్ వ్యాపారం ప్రస్తుతం చిల్లర వ్యాపారం కంటే హీనంగా మారిపోయిందని ఓ రియ ల్టర్ ఆవేదన వ్యక్తం చేశాడు. గడిచిన మూడు నాలుగే ళ్లుగా జనం వద్ద డబ్బు లేకపోవ డంతో పెట్టుబ డులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. గతంలో చేతిలో కొంత సొమ్ము ఉం దంటే ఎంతో కొంత భూమిపై పెట్టుబడి పెడదామని మధ్య తర గతి జనం భావించేవారు. ప్రస్తుతం భూమిపై పెట్టుబడి పెట్టా లంటే భయపడిపోయే పరిస్థితి. ముఖ్యంగా ఏ సమయంలో ఏ భూమి ఎంతకు పడిపోతుందోనన్న అనిశ్చిత పరిస్థితి నెలకొంది. నాలుగేళ్లలో భూమిపై పెట్టుబడి పెట్టిన వారికి ఇలాంటి చేదు అనుభవమే ఎదురైన సంఘటనలు చాలానే ఉన్నాయి. దీనికి ముఖ్యకారణం కొన్న ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడం, నిర్మాణరంగం అంత పెద్దగా ఆశాజనకంగా లేకపోవడం ప్రధాన కారణాలుగా రియల్ వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసే ఉపాధ్యాయులు, ఇతర శాఖల్లోని ఉద్యోగులు తమ జీతం సగం సేవింగ్స్ చేసేందుకు ఈఎంఐల రూపంలో బ్యాంకు నుంచి జమయ్యే విధంగా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టేవారు. కానీ, ప్రస్తుతం వారి జీతాలు ఎప్పుడు పడతాయో వారికే తెలియకుండా ఉండటంతో ఈఎంఐ ల ఫెనాల్టీలు కట్టేందుకు ఇష్టం లేక కొనుగోళ్లకు అనాశక్తి కనబరుస్తున్నారు.

# ఆర్బీకేల్లో బ్యాంకు సేవలేవీ?

విజయనగరం నవంబర్ 11 మరోఉదయం : రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు బ్యాంకింగ్ సేవలు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ఆచరణలో నీరుగారిపోయింది. వాస్తవానికి ఆర్బీకేల్లో బ్యాంకులు వారి కరస్పాండెంట్లను ఏర్పాటు చేసి సేవలు అందించాలి. జిల్లాలో ఎక్కడా అందడం లేదు. బ్యాంకు కరస్పాండెంట్లు కనీసం రెండు గంటల పాటు రైతు భరోసాకేంద్రాల వద్ద ఉండాలి. ప్రారంభంలో హడావిడి చేశారు. తర్వాత కనిపించకుండా పోయారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులు 5వేల జనాభా పైబడిన ప్రాంతాల్లోనే బ్రాంచులు నిర్వహిస్తున్నాయి. ఈ పరిస్థితిలో గ్రామీణులు, రైతులు వేరే ప్రాంతాలకు వెళ్లి బ్యాంకు సేవలు పొందాల్సి వస్తోంది. అంతే కాకుండా దైనందిన పనులను విడిచి పెట్టి బ్యాంకులోనే రోజంతా ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్బీకేల వద్దే బ్యాంకు సేవలు అందించాలన్నది ఉద్దేశం అయినా ఆచరణలో విఫలమైంది. జిల్లాలో 510 ఆర్బీకేలున్నాయి. ప్రతిచోటా కాక పోయినా కొన్ని గుర్తించిన ఆర్బీకేల్లో బ్యాంకింగ్ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకుంటే బాగుండేదన్న వాదన రైతుల నుంచి విన్పిస్తోంది. ప్రారంభంలో వ్యవసాయ శాఖ గుర్తించిన కొన్ని ఆర్బీకేల్లో ఖరీఫ్ సమయంలో బ్యాంకు కరస్పాండెంట్లు ఏర్పాటు చేశారు. తరువాత రోజుల్లో వారు ఆర్బీకేలకు వెళ్లడం మానేశారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం ఏ ఆర్బీకేలో కూడా ఈ విధానం అమలు కావటం లేదు. పక్కాగా అమలు జరిగితే గ్రామీణులు బ్యాంకు వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. రూ.20వేల వరకు ఆర్బీకేల వద్దే విత్ డ్రా చేసుకోవచ్చు. ఇతర బ్యాంకుల సేవల ద్వారా రూ.10వేలు విత్‌డ్రా చేసుకోవచ్చు. చిన్న



మొత్తాల పొదుపు, రుణాల రికవరీ, రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడం, ఆన్‌లైన్ బ్యాంకింగ్, బ్యాంకు ఖాతా నిల్వ తెలుసుకోవడం తదితర సేవలు అందివ్వాలనుకున్నారు. అసలు ఆర్బీకేలకు బ్యాంక్ కరస్పాండెంట్లు వెళ్లని కారణంగా ఇది ప్రచారానికి మాత్రమే అన్న విధంగా తయారైంది. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తామని ప్రారంభించారు. తరువాత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చాలా సచివాలయాల్లో నిలిచిపోయింది. ఆర్బీకేల్లో బ్యాంకు సేవల పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. ఖరీఫ్ పంట కాలం ప్రారంభంలో కొన్ని ఆర్బీకేల వద్ద బ్యాంకు మిత్రలను ఏర్పాటు చేశాం. ఖరీఫ్ కాలం పూర్తయిన తరువాత వారు ఆర్బీకేల వద్దకు రావడం లేదు. మళ్లీ రబీ ప్రారంభ సమయంలో రావాలని బ్యాంకర్లను కోరతాం. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామ స్థాయిలోనే ప్రాథమికంగా బ్యాంకు సేవలు పొందే వీలుంది. మళ్లీ సేవలు అందించేందుకు ప్రయత్నిస్తాం.

# క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఆన్‌లైన్ చేయండి



నెల్లూరు నవంబర్ 11 మరోఉదయం : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖల ద్వారా క్షేత్ర స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయటంతో పాటు సంబంధిత డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌చేయాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులతో కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో సమీక్షించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10 నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలకు, 15 నుంచి 49 సంవత్సరాల వయసు గల గర్భిణులకు ప్రతినెలా వైద్యపరీక్షలు జరపాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టికాహారం అందచేయాలని సూచించారు. ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న ఐదేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందచేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో గంగాభవాని, ఐసీడీఎస్ పీడీ హేన సుజన తదితరులు పాల్గొన్నారు. ఈనెల 13న దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలకు సెలవు ప్రకటించడంతో ఆరోజు కలెక్టరేట్‌లో జరగాల్సిన స్పందన కార్యక్రమం జరగదని హరినారాయణన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరలా 20వ తేదీన యథావిధిగా స్పందన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# కొండను తవ్వేసి.. గ్రావెల్‌ను తరలించేసి!

సంగం, నవంబర్ 11 మరోఉదయం : అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో రాత్రివేళ జేసీబీతో గ్రావెల్ తవ్వి ఇష్టారాజ్యంగా తరలిస్తున్నా అటు రెవిన్యూ, ఇటు మైనింగ్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న తిరుమనతిప్పలో విలువైన గ్రావెల్ ఉంది. తిరుమనతిప్పకు పడమర, ఉత్తరం వైపు కాలనీలు ఏర్పాడ్డాయి. ఇటీవల తూర్పు, దక్షిణ వైపు తిప్పకు దిగువ వైపున జగనన్న కాలనీ ఇళ్లకు స్థలాలు ఇవ్వడంతో పక్కా గృహాలు నిర్మిస్తున్నారు. గతంలో సంగం బ్యారేజీ నిర్వాహకులతోపాటు, ముంబయి జాతీయ రహదారి నిర్మాణం సమయంలో కాంట్రాక్టర్లు కొంత అనుమతి తీసుకుని గ్రావెల్, తెల్లరాళ్లు తరలించారు. ఆ తరువాత పనులు పూర్తవడంతో వదిలేశారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో అక్రమార్కులు అనువుగా చేసుకుని రాత్రివేళల్లో ఎక్స్‌కవేటర్‌లతో గ్రావెల్, తెల్లరాయిని ఇష్టారాజ్యంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తహసీల్దారు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న తిరుమనతిప్పలో అక్రమార్కులు ప్రతినిత్యం ఇష్టారాజ్యంగా ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్, తెల్లరాయి తరలిస్తున్నా



పట్టించుకునే నాథుడే కరువయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు కొందరు మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. పోలీసులు సైతం పట్టించుకోవడం లేదు. దీంతో యధేచ్ఛగా గ్రావెల్ దోపిడీ సాగుతుంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తిరుమనతిప్పలో అక్రమ గ్రావెల్ తరలింపును అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆన్‌లైన్ ఓటరు నమోదుపై దృష్టి పెట్టండి



కృష్ణ నవంబర్ 11 మరోఉదయం : ఆన్‌లైన్ ఓటరు నమోదుపై దృష్టి పెట్టడంతో పాటు ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ దిల్లీరావు సూచించారు. రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ప్రణాళిక, స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై జాయింట్ కలెక్టర్ పి. సంపత్‌కుమార్‌తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు రెవెన్యూ, ఎన్నికల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితా అత్యంత పకడ్బందీగా తుది రూపం ఇవ్వాలన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావు ఇవ్వకూడదన్నారు. మరణించిన వ్యక్తుల ఓట్ల తొలగింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో కసరత్తు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మెటీరియల్ పంపిణీ సెంటర్, పోలింగ్ అనంతరం మెటీరియల్‌ను తీసుకునేందుకు రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ సెంటర్లు, ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రాంతాలను, భవనాలను గుర్తించి నివేదికను సమర్పించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గ స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. మునిసిపల్ కమిసనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, నందిగామ ఆర్డీవో పి.సాయిబాబా, తిరువూరు ఆర్డీవో కె.మాధవి, కలెక్టరేట్ ఎన్నికల్ సూపరిటిండెంటెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు

ఏలూరు నవంబర్ 11 మరోఉదయం : విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నెట్‌వర్క్ రెక్టిఫికేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులతో ఆయన సమీక్ష నిర్వహించా రు. సమావేశంలో ముఖ్యంగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, విద్యుత్ కొత్త సర్వీసులు మంజూ రు, విద్యుత్ పంపిణీ నష్టాల తగ్గింపు, విద్యుత్ బకాయిల వసూళు, విద్యుత్ సరఫరా అంతరాయాల తగ్గింపు, విద్యుత్ పరికరాలు చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాల నే అంశాలపై అధికారులతో సమీక్షించారు.



## టిడ్కోలో జాప్యం.. ప్రజలపై వడ్డీ భారం



భీమవరం నవంబర్ 11 మరోఉదయం : బ్యాంకుల్లో రుణాలు ఇస్తే తీసుకోండి. ఒక్కా పైసా చెల్లించకండి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే రుణాలు చెల్లిస్తుంది. లబ్ధిదారులపై భారం లేకుండా చూస్తోంది. ఎన్నికల ముందు జిల్లాలో నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్ టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన భరోసా ఇది. ఆయన సీఎం కాగానే టిడ్కో లబ్ధిదారులు సంబరాలు చేసుకున్నారు. ఉచితంగా ఇళ్లు వచ్చేస్తాయంటూ ఎగిరి గంతేశారు. మళ్లీ ఎన్నికలు తరుముకొస్తున్నాయి. జగన్ ఇచ్చిన హామీలు నీటి రాతలయ్యాయి. కేవలం 300 చదరపు అడుగుల లబ్ధిదారులకు మాత్రమే ఉచితంగా అందజేశారు. అదే 365, 430 చదరపు అడుగుల కేటగిరీ లబ్ధిదారులకు చేయిచ్చారు. బ్యాంకు రుణాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాయితీతోనే లబ్ధిదారులకు సరిపెట్టారు. తీరా ఇళ్లు కూడా ఇవ్వకుండా చుక్కలు చూపిస్తున్నారు. రుణాలు తీసుకున్న వారికి ప్రభుత్వమే వడ్డీ భారం భరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇళ్లు అందజేసే వరకు ప్రభుత్వం వడ్డీ భరిస్తుందని చెప్పడం తో అంతా రుణాలు తీసుకోవడానికి ముందుకొచ్చారు. తీరా ఇప్పుడు వడ్డీతో సహా వాయిదాలు చెల్లించాలంటూ నోటీసులు వెళుతున్నాయి. దీంతో లబ్ధిదారులు హతాశులవుతున్నారు. ప్రభుత్వం అడ్డగోలుగా ముంచుతోందని మండిపడుతున్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం మెలికపెట్టింది. రెండేళ్ల వరకు రుణాలపై మారిటోరియం విధించింది. అప్పటి వరకు బ్యాంకులు లబ్ధిదారుల నుంచి రుణాలు రికవరీ చేయ కూడదు. అంటే వాయిదాలు కట్టాలని ఒత్తిడి చేయకూడదు. ఆలోగా ఇళ్లు అందజేస్తే లబ్ధిదారులు వడ్డీతో సహా వాయిదా లు చెల్లించాలి. రెండేళ్లలోగా ఇళ్లు ఇవ్వకపోతేనే ప్రభుత్వం వడ్డీని భరిస్తుంది. పాలకొల్లులో ఇదే జరిగింది. ఇళ్లు పొందిన లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఏడాదిలో వడ్డీతో సహా మొత్తం రుణాన్ని కలిపి నోటీసులు పంపిణీ చేశారు. వాయిదాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు స్పష్టం చేశా రు. దీంతో లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇళ్లు సకాలం లో ఇవ్వకుండా వడ్డీ భారం తమపై మోపుతున్నారంటూ మండిపడుతున్నారు. మరోవైపు రెండేళ్లు దాటితే ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుంది. అంటే అది అంతిమంగా ప్రజలపై భారం మోపినట్టవుతుంది. సకాలంలో ఇళ్లు మంజూరుచేస్తే ఇటు వంటి ఇబ్బందులు ఉండేవి కాదు. ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం పెద్దగా దృష్టి పెట్టలేదు. తెలుగుదేశం హయాంలో నిర్మించిన ఇళ్లకు రంగులు మార్చడానికే అమిత ప్రాధాన్యం ఇచ్చింది. దాదాపు రూ.20 కోట్లు నిధులు వృథా చేసింది. పార్టీ రంగుల ను వేసింది. అదే ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ఆసక్తి చూపలేదు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు ఇవ్వకుండా తాత్సారం చేసింది. దీంతో ఏజన్సీలు నిర్మాణాలను నిలిపివేశాయి. ఇప్పుడిప్పుడే పనులు మొదలెట్టాయి. టీడీపీ హయాలో నిర్మించిన ఇళ్లను మాత్రమే ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందజేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో వాయిదాలు వేస్తూ వస్తున్నారు. డిసెంబరులో రెండో విడత ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు మంజూరు చేయాలన్న ధ్యాసకంటే బ్యాంకు రుణాలపైనే ప్రభుత్వం ఆసక్తి చూపు తోంది. జిల్లాలో 365, 430 చదరపు అడుగుల కేటగిరీ ఇళ్లు 12,926 ఉన్నాయి. వాటికి బ్యాంకుల నుంచి రుణాలు మంజూ రు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 10,532 మంది లబ్ధిదారు లకు రుణాలు మంజూరయ్యాయి. మొత్తంగా జిల్లాలో భీమవ రం, పాలకొల్లు, తాడేపల్లిగూడెంలో 19,972 ఇళ్లు నిర్మిస్తు న్నారు. తెలుగుదేశం హయాంలోనే దాదాపు ఎనిమిది వేల మంది ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలినవి 70 శాతం అప్పట్లోనే నిర్మాణాలు చేపట్టారు. గడచిన నాలుగున్నరేళ్లలో వాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఇప్పటి వరకు సుమారు 6,600 ఇళ్లు మాత్రమే అప్పగించారు. మిగిలినవి లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉంది. కేవలం 300 చదరపు అడుగుల కేటగిరీ ఇళ్లను మాత్రమే ఉచితంగా అందజేస్తున్నారు. అదే 365, 430 చదరపు కేటగిరీల్లో అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కలిపి రూ.3 లక్షల రాయితీ ఇస్తున్నాయి. బ్యాంకుల నుంచి రూ.3.65 లక్షలు రుణం అందజేస్తున్నారు. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు భరించాల్సి వస్తోంది. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఏపీ టిడ్కో ఖాతాలో జమ అవుతు న్నాయి. వాటిని ప్రభుత్వం బదలాయించుకుంటోంది. కానీ కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు మంజూరు చేయడం లేదు. మౌలిక వసతుల కల్పనలోనూ జాప్యం చేస్తూ వస్తోంది. అదే ఇప్పుడు టిడ్కో లబ్ధిదారులకు శాపంగా మారింది. పూర్తిస్థాయి లో ఇళ్లు అప్పగించే పరిస్థితి లేదు. ప్రస్తుత ప్రభుత్వంలో అప్పగించలేని దుస్థితి నెలకొంది. మరోవైపు వడ్డీ భారాన్ని ఎవరు భరిస్తారన్న దానిపై అయోమయం నెలకొంది.

## ఓటింగ్ యంత్రాల తనిఖీ పూర్తి

భీమవరం, నవంబర్ 11 మరోఉదయం : ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ ఈసీ నిబంధనల మేరకు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఓటు వేసే యంత్రా లు, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాడ్స్ కొన్ని పని చేయటం లేదని వాటిని బెంగళూరుకు పంపుతామని చెప్పారు. కలెక్ట రేట్‌లో కలెక్టర్ ప్రశాంతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమావేశమై జిల్లాకు కేటా యించిన ఈవీఎంలు ఫస్ట్ లెవెల్ చెకింగ్ వివరాలను వెల్ల డించారు. 'జిల్లాలో అక్టోబర్ 16న మొదలైన ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ బుధవారంతో పూర్తయ్యింది. ఇప్పటి వరకు చేపట్టిన ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశాం. వాటిపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియ జేయాలి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com